News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :85 | ఖమ్మం | ఆదివారం, మే 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## అమెరికా- ఇరాన్ మధ్య మరోసారి చర్చలు

- రంగంలోకి 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్ ప్లస్'
- యూఎన్ చీఫ్‌కు ఇరాన్ లేఖ
- ఉల్లంఘనలపై సయీద్ హెచ్చరిక!

2

## విజయ్‌కు లైన్ క్లియర్

మద్దతు లేఖ అందజేసిన వీసీకే

2



# 11 నుండి విద్యా వారోత్సవాలు



- 'ప్రజా పాలన'లో భాగంగా ప్రభుత్వం నిర్ణయం
- ఎల్బీ స్టేడియంలో భారీ ప్రారంభోత్సవం
- జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి విద్యాశాఖ వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అధికారులను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై శనివారం ఆయన సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

2

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం




వివరాలు 2లో..

## కరీంనగర్ బంద్ సంపూర్ణం

- బీఆర్ఎస్ పిలుపునకు వ్యాపారుల స్వచ్ఛంద మద్దతు
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అరెస్ట్

2





## కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసే యత్నం

- అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
- కేసీఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు.

2

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్




### పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు
### రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
### పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, మే 9:** ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల

మిగతా 2 లో

# నేడు నగరానికి నమో

### ప్రధాని హైదరాబాద్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
### పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ
### సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. మూడంచెల భద్రత




భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు.. ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆదివారం మధ్యాహ్నం 2:50 గంటలకు ప్రత్యేక విమానంలో మోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.


2

# సంజయ్‌కు సన్‌స్ట్రోక్!

కేంద్ర మంత్రి కుమారుడిపై పోక్సో కేసు

వివరాలు 2వ పేజీలో

- సాయి భగీరథ్‌పై బాలికపై లైంగిక దాడి ఆరోపణలు
- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- రాష్ట్ర రాజకీయాల్లో దుమారం
- మోదీ పర్యటన వేళ కేంద్ర మంత్రికి కొత్త చిక్కులు
- 5 కోట్లు డిమాండ్ చేశారంటూ కరీంనగర్‌లో భగీరథ్ కంప్లైంట్
- గతంలోనూ ర్యాగింగ్ కేసు.. ఇప్పుడు పోక్సో..
- సోషల్ మీడియాలో పదవికి రాజీనామా డిమాండ్



## బెంగాల్ సీఎంగా సువేందు

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సీఎంలు హాజరు

వివరాలు 2లో..



# భూముల ధరల పెంపు నిర్ణయం

## రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్

**హైదరాబాద్, మే 9:** భూముల ధరల సవరణ నిర్ణయంతో తెలంగాణలో రిజిస్ట్రేషన్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. స్థిరాస్తుల మార్కెట్ విలువ పెంచేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విలువలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు చొరవ చూపుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనంగా పని చేయనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పనివేళలుగా ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీ నగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. అవసరమైతే మరింత సమయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించింది.

# లేగదూడను రక్షించబోయి..

## బావిలో పడిప్రాణాలు కోల్పోయిన తండ్రీ కొడుకులు



**ములుగు, మే 9 :** ప్రమాదవశాత్తు బావిలో పడ్డ లేగదూడను రక్షించే క్రమంలో తండ్రీ కొడుకులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తండ్రీకొడుకులైన రస్పుత్ రాజు, పవన్‌లు కర్లపల్లి గ్రామంలోని సుమారు 35 అడుగుల లోతైన బావిలో లేగదూడ పడిపోవడంతో దానిని కాపాడేందుకు ఆ బావిలోకి దిగారు. అయితే ఇద్దరూ ఒకే తాడుతో బావిలోకి దిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తాడు ఒక్కసారిగా తెగిపోవడంతో ఇద్దరు బావిలో పడిపోయి నీటిలో చిక్కుకున్నారు. గోవిందరావుపేట సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీనులు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రస్పుత్ రాజు మృతదేహాన్ని బయటకు తీశారు. పవన్ మృతదేహం కోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు కొనసాగిస్తున్నారు. తండ్రీకొడుకులు గొప్ప మనసుతో ఓ మూగజీవిని రక్షించాలనుకుని ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో మునిగి

# హైదరాబాద్ యువతి మృతి

## కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు



**హైదరాబాద్, మే 9:** అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో మునిగి ఓ తెలుగు యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదం రేపింది. వర్జీనియాలో నివాసముంటున్న వీణ అనే యువతి మరణంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రెండు రోజుల క్రితం ఓ ఫంక్షన్‌లో పాల్గొనేందుకు ఫ్లోరిడా వెళ్లిన ఆమె.. అక్కడే స్విమ్మింగ్ పూల్ వద్ద జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీణ తల్లిదండ్రులు దేవేందర్ రెడ్డి–సునీత ఎల్‌బినగర్ నియోజకవర్గ పరిధి లింగోజిగూడ డివిజన్‌లో నివాసం ఉంటున్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కుమార్తె మరణ వార్తతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషాదం గురించి తెలుసుకున్న ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నేరుగా వీణ తల్లిదండ్రులు ఉంటున్న నివాసానికి వెళ్లారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీణ భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

# కారులో గ్యాస్ నింపుతుండగా మంటలు

## పేలుడు ధాటికి రెండుకార్లు, టూవీలర్ దగ్ధం

**కామారెడ్డి, మే 9:** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఓ కారులో గ్యాస్ నింపుతుండగా ఒక్కసారిగా ట్యాంకు పేలింది. ఈ ప్రమాదంలో కారు పక్కన పార్కింగ్ చేసి ఉన్న మరో రెండు కార్లు, ద్విచక్రవాహనం దగ్ధమయ్యాయి. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు.

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్–2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని




సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

# కరీంనగర్ బంద్ సంపూర్ణం

- బీఆర్ఎస్ పిలుపునకు వ్యాపారుల స్వచ్ఛంద మద్దతు
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అరెస్ట్

**కరీంనగర్, మే 9:** ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణుల దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన బంద్ పిలుపు కరీంనగర్ నగరంలో విజయవంతంగా కొనసాగుతోంది. నగరంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపి షాపులు మూసివేశారు. బంద్ నేపథ్యంలో రోడ్లపైకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేసి టీటీసీకి తరలించారు. శనివారం ఉదయం నుంచే గంగుల కమలాకర్ ఇంటి వద్ద మోహరించిన పోలీసులు ఆయనను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు గంగాధర మండలం బూరుగుపల్లి నుంచి బంద్‌లో పాల్గొనేందుకు బయలుదేరిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. ఆయనను అదుపులోకి తీసుకుని బూరుగుపల్లిలోని నివాసానికి తరలించి హౌస్ అరెస్టు చేశారు. ప్రస్తుతం కరీంనగర్ లో బంద్ ప్రశాంతంగా సాగుతోంది. నగరంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. పోలీసులు నిరసనకారులు రోడ్లపైకి రాకుండా ఎక్కడికక్కడే అరెస్టులు కొనసాగిస్తున్నారు.






# భాగ్యనగరానికి ప్రధాని మోదీ రాక

## పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

### సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. మూడంచెల భద్రత

**హైదరాబాద్, మే 9:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు.. ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆదివారం మధ్యాహ్నం 2:50 గంటలకు ప్రత్యేక విమానంలో మోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడం చెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు ప్రత్యేక రక్షణ బృందాలు.. స్నైపర్లు.. మఫ్టీ పోలీసులు.. క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన.. బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ఆంక్షలు అమ లులో ఉంటాయి. ముఖ్యంగా బేగంపేట విమానాశ్రయం నుండి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రిస్తారు.


# సంజయ్‌కు సన్‌స్ట్రోక్!

- సాయి భగీరథ్‌పై బాలికపై లైంగిక దాడి ఆరోపణలు
- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- రాష్ట్ర రాజకీయాల్లో దుమారం
- మోదీ పర్యటన వేళ కేంద్ర మంత్రికి కొత్త చిక్కులు
- 5 కోట్లు డిమాండ్ చేశారంటూ కరీంనగర్‌లో భగీరథ్ కంప్లైంట్
- గతంలోనూ ర్యాగింగ్ కేసు.. ఇప్పుడు పోక్సో..
- సోషల్ మీడియాలో పదవికి రాజీనామా డిమాండ్

**హైదరాబాద్, మే 9:** నేడు ప్రధాన రాష్ట్ర పర్యట వేళ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కు కొడుకుతో తలనొప్పి మొదలయింది. తన కుమారుడు బండి సాయి భగీరథ్ చుట్టూ రాజకీయ సెగలు ముసురుకుంటున్నాయి. మైనర్ బాలికను లైంగికంగా వేధించాడన్న ఆరోపణలతో ఆయనపై హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదవ్వడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. గతంలో యూనివర్సిటీలో తోటి విద్యార్థిపై దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్, ఇప్పుడు అంతకంటే తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కోవడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనకు వస్తున్న సమయంలో ఈ ఉదంతం వెలుగులోకి రావడం బీజేపీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

### పేట్ బషీరాబాద్‌లో నమోదైన పోక్సో కేసు

బాధితురాలి తల్లిదండ్రులు మేడ్చల్ జిల్లాలోని పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించి సంచలన ఆరోపణలు చేశారు. తమ మైనర్ కూతురిని (17 ఏళ్లు) మొయినాబాద్‌లోని ఒక ఫామ్ హౌస్‌కు మరియు మరో రెండు ప్రాంతాలకు తీసుకెళ్లి, అక్కడ ఆమెకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపుల కారణంగా తమ కుమార్తె తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు మొదట కేసు నమోదులో తాత్సారం చేసినా, బాధితులు కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించడంతో బీఎన్ఎస్ 74, 75 సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11, 12 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.



### హనీట్రాప్ అంటూ భగీరథ్ ఎదురు దాడి

అయితే, తనపై వచ్చిన ఆరోపణలను సాయి భగీరథ్ పూర్తిగా ఖండించారు. పేట్ బషీరాబాద్‌లో కేసు నమోదు కావడానికి ముందే ఆయన కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై హనీట్రాప్ కుట్ర జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ఆ అమ్మాయి తనకు ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైందని, తామిద్దరం కలిసి విజయవాడ, అరుణాచలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు వెళ్లామని ఆయన పేర్కొన్నారు. కొంతకాలం తర్వాత ఆ అమ్మాయిని వివాహం చేసుకోవాలని ఆమె తల్లిదండ్రులు తనపై ఒత్తిడి తెచ్చారని, అందుకు నిరాకరించడంతో రూ. 5 కోట్లు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేశారని భగీరథ్ ఫిర్యాదులో తెలిపారు. గతంలో భయపడి ఆ అమ్మాయి తండ్రికి రూ. 50 వేలు చెల్లించానని, కానీ ఇప్పుడు భారీ మొత్తం కోసం తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన వాదించారు.

### నేడు ప్రధాని మోదీ పర్యటన వేళ..

ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం రాజకీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలతో పాటు, ఈ వ్యవహారంలో హనీట్రాప్, రూ. 5 కోట్ల బ్లాక్‌మెయిల్ కోణాలు వెలుగులోకి రావడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలోనూ సాయి భగీరథ్ ర్యాగింగ్ కేసుల్లో చిక్కుకోవడం, ఇప్పుడు ఏకంగా పోక్సో వంటి తీవ్రమైన కేసు నమోదు కావడంతో ప్రధాని పర్యటన వేళ బండి సంజయ్‌కు ఇది పెద్ద తలనొప్పిగా మారింది.

### పరువు పోతుందనే ఆందోళనలో బండి

ఈ ఉదంతం ఇప్పటికే ఢిల్లీలోని బీజేపీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న బండి సంజయ్, తన సొంత కుమారుడిపైనే ఇటువంటి నేరారోపణలు రావడంతో అధిష్టానం పెద్దల వద్ద పరువు పోతుందనే ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే ఈ పరిణామాలపై కేంద్ర పెద్దలు సీరియస్‌గా ఉన్నారని, దీనిపై పూర్తి స్థాయి నివేదికను కోరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### కేంద్ర మంత్రి పదవికి రాజీనామా డిమాండ్

ఈ ఉదంతం రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది.



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉంటూ శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన బండి సంజయ్, నేరచరిత్ర కలిగిన తన కుమారుడిని ఇంట్లో పెట్టుకోవడం ఏంటని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. సోషల్ మీడియాలో బండి సంజయ్‌ను తక్షణమే పదవి నుండి తప్పించాలనే డిమాండ్ ఊపందుకుంది. గతంలో ర్యాగింగ్ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి కేంద్ర మంత్రి హోదాలో ఉన్న తండ్రి అండగా నిలుస్తున్నారని, ఇప్పుడు కూడా బాధితులపైనే ఎదురు కేసులు పెట్టించడం ద్వారా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పోలీసుల విచారణలో కీలక అంశాలు

ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడంతో పాటు, ఘటనా స్థలాల్లో లభించే ఆధారాలు, కాల్ డేటా మరియు ఇతర డిజిటల్ ఆధారాలను సేకరిస్తున్నారు. మరోవైపు కరీంనగర్ పోలీసులు భగీరథ్ ఫిర్యాదు మేరకు ఆ యువతి మరియు ఆమె తల్లిదండ్రులపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రెండు వైపులా భిన్నమైన వాదనలు వినిపిస్తుండటంతో, అసలు ఇది పథకం ప్రకారం జరిగిన 'హనీట్రాప్' లేక ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణమా? అనేది విచారణలో తేలాల్సి ఉంది.

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత - అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి

- ఈనెల 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి
- సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది
- అభివృద్ధికి మూలమైన జనగణ లో పాల్గొనండి.
- జనగణన పై అవగాహన వాక్ ర్యాలీని ప్రారంభించి పాల్గొన్న అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి :**జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.
జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు.
మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.
జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు.
దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం -- మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**సికె న్యూస్ ప్రతినిధి :** నేడు గుడిహత్నూర్ మండలంలోని దమన్ గూడ గ్రామానికి చెందిన భాస్కర్ (టీచర్) గారి కూతురు వివాహ వేడుక వారి స్వగ్రామంలో ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్,స్థానిక సర్పంచ్, మొర్కండి సర్పంచ్ తొడసం నాందేవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, బొజ్జ సాయన్న, యండి సద్దాం, ఆడే జైపాల్, దౌలత్ రావు,నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## 1 లక్షల రూపాయల ఎల్ఓసీ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే గారు

**(సీ కే న్యూస్) చేగుంట :** నిన్న రాత్రి గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మల్దకల్ మండలం కేంద్రంలో చెందిన సాలే వీరన్న వా/శీ శివన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్షల రూపాయలు ఎల్ఓసీ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, నాయకులు వెంకటన్న, చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ, ఉరుకుందు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సవిటి చెరువుకు కొత్త జీవం..

- రైతు భూములకు సారవంతమైన చెరువు మట్టి
- పూడిక తీత పనులకు అనుమతులు -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం ఘన ముగింపు

**న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు మే 09 2026:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజులపాటు నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కేసుపల్లి గ్రామ పరిధిలోని సవిటి చెరువులో పూడిక తీత పనులకు అధికారికంగా అనుమతులు జారీ చేశారు. చెరువులో తీయబడుతున్న పూడిక మట్టిని రైతులు తమ వ్యవసాయ భూములకు తరలించుకొని వెళ్లేందుకు అనుమతి కల్పించినట్లు అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చెరువుల పూడికను వ్యవసాయ భూములకు తోడుకోవడం వల్ల భూమి సారవంతంగా మారుతుందని వివరించారు. చెరువు మట్టిలో సహజసిద్ధమైన సేంద్రియ పదార్థాలు అధికంగా ఉండటంతో భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని, దాంతో నేల నాణ్యత మెరుగుపడటమే కాకుండా పంటల దిగుబడులు కూడా అధికమయ్యే అవకాశముందని తెలిపారు. అలాగే భూమిలో సేంద్రియ కర్బనం పెరగడం వల్ల రైతులు వినియోగించే రసాయన ఎరువుల పరిమాణం తగ్గి, ఎరువుల సమతుల్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు.
వ్యవసాయ భూముల్లో చెరువు మట్టిని వినియోగించడం ద్వారా నేల తేమ నిల్వ ఉండటానికి కూడా ఉపయోగపడుతుందని, దీని వలన నీటి వినియోగం తగ్గి రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని అధికారులు వెల్లడించారు. రైతులు ఆధునిక పద్ధతులతో పాటు ప్రకృతి అనుకూల వ్యవసాయ విధానాలను కూడా అనుసరించాలని సూచించారు.
అదేవిధంగా మొక్కజొన్న, మిర్చి, పత్తి వంటి పంటల అవశేషాలను పొలాల్లో తగలబెట్టడం వల్ల కలిగే అనర్థాలను రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చడం వలన భూమిలో ఉండే సూక్ష్మ జీవులు నశించి భూసారం తగ్గిపోతుందని తెలిపారు. అంతేకాకుండా వాయు కాలుష్యం పెరగడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని చెప్పారు. పంట అవశేషాలను సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని రైతులకు సూచించారు.
వారం రోజులపాటు నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం ద్వారా రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్, నీటిపారుదల శాఖ ఉప విభాగ అధికారి కిషోర్, సహాయ కార్యనిర్వహణ అధికారి నవీన్, వ్యవసాయ అధికారి నర్సింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారి భవ్యతో పాటు ఆయకట్టు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## అయిజలో అగ్నిప్రమాదం.అగ్నిలో 10 గడ్డివాములు దగ్ధం!

**(సీ కే న్యూస్)** జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం లో అయిజ పట్టణ కేంద్రంలో నేడు 10వ వార్డు దుర్గ నగర్‌లో ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలతో పదికి పైగా గడ్డివాములు కాలి బూడిదయ్యాయి.
అయిజలో ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్లనే మంటలను సకాలంలో ఆర్పలేకపోయామని, తీవ్ర ఆస్తి నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అయిజ పట్టణంలో శాశ్వత 'ఫైర్ స్టేషన్'ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



**(సీ కే న్యూస్) చేగుంట :** ఐజ మండల కేంద్రం, అలంపూర్ నియోజకవర్గం. రోడ్డు ఎక్కిన రైతన్నలు మొక్కజొన్న దాన్యమును గోదాములకు తరలించలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య నెల రోజుల నుంచి పడిగాపులు కాస్తున్న రైతులను పట్టించుకోలేని రాబందుల రేవంత్ రెడ్డి సర్కార్
జోగులాంబ గద్వాల జిల్లా
మొక్కజొన్న బస్తాలు గోదాంలకు తరలించాలని అయిజ పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ లో మొక్కజొన్న రైతుల ధర్నా 20 రోజుల క్రితం కాంటా పట్టి నిలువ చేసిన బస్తాలను మార్క్ ఫెడ్ అధికారులు తరలించకుండా కాలయాపన చేస్తుండటంతో విసుగు చెంది రోడ్డు ఎక్కిన రైతులు.
వారికి మద్దతుగా ధర్నాలో కూర్చొని వారికి సంఘీభావం తెలిపిన రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ.. మొక్కజొన్న లను కాంట వేసి 20 రోజులు అయితే కూడా వాటిని గోదాములకు తరలించాలేని అసమర్ధ రేవంత్ రెడ్డి సర్కార్. 20 రోజుల నుంచి రైతుల కళ్ళలో కన్నీళ్లు కార్పిస్తున్న రాక్షస పాలన కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులు 20 రోజుల నుంచి పడిగాపులు కాస్తూ కనీసం మార్కెట్ యాల్లో మినిమం సదుపాయాలు లేకుండా ఎండకు వానకు తల్లడిల్లి పోతున్నారు దాన్యము తరలించకపోవడంతో. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని దుర్మార్గపు ప్రభుత్వం పంటకు బోనస్ ఇవ్వలేని మోసపూరిత కాంగ్రెస్.రుణమాఫీ చేయకుండా మోసం.మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టిన మోసపూరిత కాంగ్రెస్. యూరియా బస్తాలు సరఫరా చేయలేని అసమర్థ కాంగ్రెస్ పాలన. మార్కెట్ యార్డ్ కి తెచ్చి కాంటా వేసిన ధాన్యాన్ని గోదాములకు తరలించలేని రాక్షస ప్రభుత్వం. పండించిన పంటకు బోనస్ ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం.రైతులకు ఇచ్చిన హామీలను గాలిలో వదిలేసి ఇవాళ రైతు నెత్తుల మీద ఉరితాలు బిగిస్తున్న రాక్షస ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్.బడా కాంట్రాక్టర్లకు కమిషన్ల కోసం డబ్బులు ఇవ్వడానికి అయితే ఉన్నాయి కానీ ఇవాళ రైతు పండించిన మొక్కజొన్న దాన్యమును మార్కెట్ యార్డ్ నుంచి గోదాములకు తరలించడానికి లారీలు లేవని చేతులెత్తేస్తున్న దుర్మార్గమైన ప్రభుత్వం. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలలో రైతులు చనిపోతే కూడా పట్టించుకోని రైతు ద్రోహుల ప్రభుత్వం.
రెండు రోజుల్లో ఐజ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న ధాన్యమును మొత్తమును గోదాములకు తరలించాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతుల తో కలిసి రోడ్డును దిగ్బంధం చేస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరేష్, రాముడు, మద్దిలేటి, హనుమంతు,గోవిందు, శేషన్న పెద్దఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు

## నాగులవంచలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్ మరియు పకృతి వైద్యాలయాలకు శంకుస్థాపన



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్ మరియు పకృతి వైద్యాలయాలకి వేదోక్తమంత్ర పఠనాలతో శనివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. ఈ విద్యాసంస్థలో ఖ+ నుంచి ా+ వరకు విలువలతో కూడిన ఉచిత కంప్యూటర్ విద్య తో పాటు అగ్రిటేక్ లో సాంకేతిక శిక్షణ అందించడం జరుగుతుందని శ్రీ సత్యసాయి సంస్థ ల బాధ్యులు వెల్లడించారు. నాగులవంచ లో జన్మించిన ఆంధ్రా రాష్టానికి చెందిన విజయవాడ వాసి చల్లా కోటయ్య 3 కోట్ల రూపాయల విలువైన 5ఎకరాల భూమిని దానం చేశారుశంకుస్థాపన అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సీతంపేట సర్పంచ్ ఆళ్ల మణెమ్మ , ఎఎజ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా), బయ్యన బాబు (చీ=అ సీతంపేట), డైరక్టర్ లు చల్లా కోటయ్య, మాధవరపు నాగేంద్ర(ఎ), వంగవేటి భాస్కర్ రావు(నేలకొండపల్లి), శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్, శ్రీ సత్యసాయి ధ్యానమండలి చైర్మన్ బిక్షమ్య గురూజీ , మాదిరాజు రామచంద్రరావు, చెరుకూరి కృష్ణమూర్తి, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీ సి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన, గొడుగుపల్లి సర్పంచ్ మద్దెల వనజ

- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి



**మే 09 (సీ కే న్యూస్) చేగుంట :** గొడుగుపల్లి గ్రామంలోనీ ఎస్సీ కాలనీ 2 బిహెచ్ కే, లో సీసీ రోడ్ పనులను, సర్పంచ్ మద్దెల వనజ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరిగింది,వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మంచినుపల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, నాయకులు భాస్కర్, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, దుధేడ లక్ష్మి, సత్తా లింగం, మంత్రి కర్ణాకర్, నల్ల నరేష్, మద్దెల మల్లేశ్, తిరుపతి రెడ్డి, దుర్గని జీవయ్య, సురంపల్లి నాగరాజు, సురంపల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళామందించిన దాతలు



**శ్రీరంగాపూర్ సి కే న్యూస్ :**శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శనివారం రోజున పెద్దమ్మ గుడినిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ కులస్తులు దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు . కాబట్టి పెద్దమ్మ గుడి నిర్మాణనకు
1) క్రీస్తు శేషులు బాదేపల్లి సాయిబాబా గౌడ్, బాదేపల్లిరామన్ గౌడ్, మరియు ఆటోవెంకటయ్య గౌడ్ కలిసి గుడి పై ఉన్న చిన్న పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని 20000 వేలు పెట్టి ఇప్పించారు. కాబట్టి మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భారతి ఎల్ల గౌడ్ మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మెంటే పల్లి శంకర్ నాయుడు జర్నలిస్ట్ కుమ్మరి బాలరాజ్ వార్డ్ మెంబర్ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ టీచర్ శ్రీకాంత్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్ బుక్క ఆనంద్ సాకలి అశోక్ అబ్దుల్లా నాగన్న ఆంజనేయులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ కి జి హుజూర్ అంటున్న ఎక్సైజ్ శాఖ.

- ప్రజా ఆరోగ్య బాధ్యత ఎవరిది.....?
- దుమ్ముగూడెం లో విచ్చలవిడిగా కల్తీ మద్యం.
- పత్రికలలో కథనాలు వచ్చిన విచారణ శూన్యం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,** ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య బాధ్యత అధికారులకు పట్టడం లేదా అంటే అవునని చెప్పాలి..... ఏజెన్సీ ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని ధనార్జనే లక్ష్యంగా విచ్చల విడిగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న పట్టించుకుండే నాధుడే కరువయ్యారు. గిరిజనుల అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకొని సిండికేట్ మాఫియా కోట్లు సంపాదిస్తున్న వాళ్లకి జీ హుజూర్ అంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో మద్యం వ్యాపారులు సిండికేటుగా మారి విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు తీవ్ర విఘాంతాన్ని కలిగిస్తున్న విషయం తెలిసిందే. పచ్చని పల్లెలలో మద్యం సృష్టిస్తున్న విద్వాసంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్న అడిగే నాధుడే లేరని మండల ప్రజలు వాపోతున్నారు. బెల్ట్ షాపులను అరికట్టకపోగా మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కనీస విచారణ సైతం చేపట్టడం లేదని తెలుస్తుంది. బ్రాండెడ్ బాటిల్ల సీలు తీసి చీప్ లిక్కర్లను మిక్స్ చేసి ప్రజా ఆరోగ్యానికి గండి కొడుతూ లక్షల రూపాయలు గడిస్తున్న వాల్ ఇచ్చే మామూలతో సంతృప్తి పడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రజా ఆరోగ్యానికి గాలికి వదిలేస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

**పత్రికలలో కథనాలు వచ్చిన విచారణ శూన్యం.....**

మద్యం మాఫియా పై గత పది రోజుల నుండి వివిధ పత్రికలతో పాటు పలు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా కథనాలు వెలుబడుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు గానీ పోలీస్ శాఖ అధికారులు గానీ మాకేం సంబంధం ఉన్నట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం జిల్లా స్థాయి అధికారులైన పత్రిక కథనాలపై స్పందిస్తారంటే స్థానిక అధికారులకు లేని బాధ మాకెందుకు అన్నట్టుగా తప్పించుకుంటున్నారు. నూతన మధ్య వ్యాపారం ప్రారంభమైన నాటి నుండే దుమ్ముగూడెం మండలంలో ఎమ్మార్పీ రేట్లు రెండింతలు అదనంగా విక్రయాలు జరుపుతున్నారు. అంతేకాకుండా ఒడిస్సా ఛత్తీస్గఢ్ నుండి నాసిరకపు జీరో సరుకు సైతం తీసుకువచ్చే ఏజెన్సీ ప్రజలకు అంట కడుతున్నారు అన్న ఆరోపణలు వినపడుతున్న ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదు. ఇటీవల కల్తీ మద్యం విక్రయిస్తున్నరని పలు ప్రజాసంఘాలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఆ శాఖలో ఉలుకు పలుకు లేదని తెలుస్తుంది. దుమ్ముగూడెం మండలంలో విచ్చల విడిగా చెలరేగిపోతున్న మద్యం మాఫియా పై స్థానిక అధికారులు స్పందించకపోతే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసేందుకు పలువురు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది. సుదీర్ఘకాలంగా ఒక వ్యక్తి కనుసైగల్లోనే ఈ మద్యం మాఫియా రాజ్యమేలుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతగాడికి ఉన్న పలుకుబడి తోనే పలు రాజకీయ పార్టీలను సైతం మ్యానేజ్ చేసి పబ్బం గడుపుకుంటున్నారని తెలుస్తుంది. పార్టీల ముడుపులిచ్చి విచ్చలవిడి మద్యం వ్యాపారని కొనసాగించడం పై పలు రాజకీయ పార్టీల కింద స్థాయి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. ప్రధాన అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు మద్యం మాఫియా పై స్పందించక పోవడంతో ఆ పార్టీలో ఉన్న మహిళా కార్యకర్తల సైతం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. మద్యం మాఫియా కి తలవంచితే భవిష్యత్తులో ప్రజలు క్షమించాలని ఇకనైనా రాజకీయ పార్టీలు సిండికేట్ దందాపై స్పందించాలని ద్వితీయ స్థాయి కార్యకర్తలు నాయకుల వద్ద తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. ఏదైనాప్పటి కీ దుమ్ముగూడెం మండలంలో కొనసాగుతున్న మద్యం సిండికేట్ దందా అధికారులనే కాక రాజకీయ పార్టీలను సైతం వివాదాల్లోకి లాగుతుందని చెప్పాలి. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మధ్య మాఫియాకు అడ్డుకట్ట వేయకపోతే రాజకీయ పార్టీల నుండి కూడా పోరాటాలు ప్రారంభమయ్యే అవకాశం స్పష్టంగా కనబడుతుందని తెలుస్తుంది.

## సెన్సెస్-2027 ఇండ్ల గణనకు ప్రజలు సహకరించాలి:

చేగుంట తాసిల్దార్ శివప్రసాద్ విజ్ఞప్తి,



**మే 09 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల్ శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం, 'సెన్సెస్–2027' మొదటి దశలో భాగంగా మే 11 నుండి ప్రారంభం కానున్న ఇండ్ల గణన ప్రక్రియపై చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో శనివారం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ, గణన కోసం వచ్చే ఎనిమరేటర్లకు ప్రజలు ఖచ్చితమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా గణన సమయంలో గోప్యతా నియమాల దృష్ట్యా ఆధార్ నంబర్ గాని, ఓటీపీ గాని చెప్పవలసిన అవసరం లేదని, కేవలం ఇంటి నంబరు, ఇంటికి సంబంధించిన వివరాలు మాత్రమే తెలపాలని సూచించారు. అలాగే ప్రజలు స్వయంగా 'సెల్ఫ్ ఎనిమరేషన్' చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ భూమేష్, సర్పంచ్ నర్సింహా, ఉపసర్పంచ్ స్వామి, పంచాయతీ సెక్రటరీలు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా, మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటర్ మ్యాపింగ్, ప్రోజెనీ వివరాలను తప్పనిసరిగా పూర్తి చేయించుకోవాలని తాసిల్దార్ సూచించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం బూత్ స్థాయి అధికారుల ( బి ఎల్ వో ) ద్వారా నిర్వహించబడుతోందని, వివరాలు అందించని యెడల భవిష్యత్తులో ఓటు తొలగించబడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు ఈ విషయాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బిజెపి చలో పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభను జయప్రదం చేయండి.. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ గారు పిలుపు...

**(సీ కే న్యూస్)** వలిగొండ మండల కేంద్రంలో బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా శ్రీ పాశం భాస్కర్ గారు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, రాస వెంకట్, మైసొల్ల రామ నర్సు ,మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి ,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామచంద్రం, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు వట్టి పల్లి సంతోష్, సైదుల్ రెడ్డి, రాజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే తొమ్మిది.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ,

మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు మీడియా ద్వారా కార్యకర్తలను కోరినారు .

## ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం.



**సి కే న్యూస్** మీడియాతో మాట్లాడుతూ మూడోసారి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతంతో బహిరంగ సభను జయప్రదం చేసి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు,తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది వేల కోట్ల అభివృద్ధి పనులకు ఆయన ఈ నెల 10వ తేదీన శ్రీకారం చుడతారని తెలిపారు, అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ లో ప్రజలకు అందుబాటులో కి మరిన్ని సేవలు అందించేందుకు ప్రధాని చేతుల మీదగా మరిన్ని బ్లాకులు ప్రారంభం అవుతాయని అన్నారు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు భారీ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని మీడియా ద్వారా కోరినారు.

## తలసేమియా బాధితులలో బరోసా నింపుదాం




పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్ నేతాజీ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తన పుట్టినరోజు సందర్భంగా తలసేమియా పిల్లల కు పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు నేరడ సర్పంచ్ దూసరి నేతాజీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తలసేమియా అంటే ఒక జన్యుపరమైన రక్త రుగ్మత. ఈ వ్యాధి ఉన్న వారిలో హిమోగ్లోబిన్ సరిగా ఉత్పత్తి కాదు. దీనివల్ల వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది అని సామాన్య మధ్య తరగతి వారికి ఇది పెను భారంగా ఉంటుంది అని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలబడి బరోసా కల్పించాలని కోరారు

## పోగొట్టుకున్న 3,50,000/- లక్షల విలువైన బ్రాస్లెట్ భక్తునికి అందజేత....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 09,** భద్రాచలంలో శనివారం రామయ్య దర్శనానికి రాజమండ్రి నుంచి వచ్చిన వీర బ్రహ్మానంద స్వామి అనే భక్తుడు పోగొట్టుకున్న బంగారు బ్రాస్లెట్ ను ఆయనకు దేవస్థానం అధికారులు తిరిగి అందజేశారు. రామాలయ దర్శనం సమయంలో బంగారు బ్రాస్లెట్ ను ఆయన పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో కొత్త గూడెం కి చెందిన వెంకటేశ్వర్లు అనే భక్తుడికి ఆ బంగారం దొరకగా భద్రాచలం కు చెందిన జి వెంకటేశ్వరరావు సహకారంతో దేవస్థానం అధికారులకు ఆ బ్రాస్లెట్ అందజేశారు. ఈ క్రమంలో బ్రాస్లెట్ ను పోగొట్టుకున్న వీర బ్రహ్మానంద స్వామికి ఆ ఇరువురి సమక్షంలో ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది ద్వారా వారికి అందజేశారు. వీర బ్రహ్మానంద స్వామి కి అందజేసిన బంగారు బ్రాస్లెట్ విలువ రూ. మూడున్నర లక్షలు ఉండటం విశేషం. వీర బ్రహ్మానంద స్వామి పోగొట్టు కోగా దొరికిన బంగారు బ్రాస్లెట్ ను ఆయనకు అందజేసిన వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావును దేవస్థానం అధికారులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు వార్డ్ మెంబర్ షేక్ మీరాసాహెబ్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని: మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన జడ శ్రీను మల్లేశ్వరి ప్రథమ కుమారుడు రమేష్ – దివ్యల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశబోయినసురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామం.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే తొమ్మిది.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ,

మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు మీడియా ద్వారా పిలుపునిచ్చారు.

## విధేయతకే పట్టం.. చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపి నియామకం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్కల ఆశీస్సులతో ఈ నియామకం జరిగినట్లు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి.

మల్లు భట్టి విక్రమార్క -- నందిని విక్రమార్కలకు అత్యంత సన్నిహిత అనుచరుడిగా పేరుగాంచిన కన్నెబోయిన గోపి కుటుంబం తరతరాలుగా కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తూ వస్తోందని నాయకులు తెలిపారు. 2007లో మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క నిర్వహించిన ప్రగతి యాత్రతో ఆకర్షితుడైన గోపి అప్పటి నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు.

మండల వ్యవస్థ ఏర్పాటైన తరువాత తొలిసారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించటం విశేషమని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన గోపికి ఈ గౌరవం దక్కడం పట్ల మండలవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ఈ సందర్భంగా కన్నెబోయిన గోపి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# భద్రాచలంలో గిరిజన విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల విద్యార్థుల 15 రోజుల వేసవి శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించి ముగించడం జరిగిందని పి ఎమ్ ఆర్ సి ఏసీఎంవో రమేష్ అన్నారు.

శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో జిసిడివో అలివేలు మంగతాయారుతో కలిసి ఆయన పాల్గొన్నారు. 15 రోజుల వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న నృత్యాలు, పాటలు, యోగ, ఆర్ట్ ఉ క్రాఫ్ట్ ప్రదర్శనలు తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులో నిర్వహించేది విద్యార్థినీ విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికి మరియు వారికి ఇష్టమైన క్రీడలు ఇతర కళలపట్ల మక్కువ కలిగించి ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఈ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని, 15 రోజులుగా మీరు నేర్చుకున్న ప్రతి అంశాలను ప్రతిరోజు సాధన చేసి మీరు అనుకున్నది సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు.

అనంతరం జి సి డి వో అలివేలు మంగతాయారు మాట్లాడుతూ 15 రోజుల వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు వారికి ఇష్టమైన కళలు మరియు ఇతర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి నేర్చుకొని పరినీతి చెందారని ఈ సందర్భంగా వారి ప్రతిభను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె తెలుపుతూ వేసవి సెలవులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నేర్చుకున్న వివిధ అంశాలు వారి మనసులోని భావాలను విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇటువంటి క్యాంపులు నిర్వహించడం వలన విద్యార్థిని విద్యార్థులు వారికి ఇష్టమైన కళలు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని చదువుతోపాటు కళా రంగంలో కూడా స్థిరపడడానికి దోహద పడతాయని, పిల్లలలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికితీయడానికి ఐటీడీఏ పీవో ప్రత్యేక బాధ్యత తీసుకొని గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల చూపుతున్న కృషికి మా తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పిల్లల తల్లిదండ్రులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం క్యాంపు ఇంచార్జ్ సీహెచ్ సుభద్ర, అసిస్టెంట్ క్యాంపు ఇంచార్జ్ పి.జే నాగరాజు, హెచ్‌డబ్ల్యూఓ వసంత్, పీడీ మహాలక్ష్మి, పీఈటీలు, రిసోర్స్ పర్సన్స్ నటరాజ్, అజ్మీరా విజయలక్ష్మి, నాగలక్ష్మి, సుజాత మరియు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం.

- దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు.
- భద్రాద్రి డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న...
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్విషర్ వెంకట నరసయ్య...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా వెంకట నరసయ్యను నియమించిన ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకై శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్నని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట నరసయ్య

ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా డిసిసి ఆదేశాల మేరకై నూతన భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ల కొరకు దళిత నాయకులు 15-5-2026 శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల డిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న మరియు అబ్జర్వర్ వెంకట నరసయ్య వారి సమక్షంలో అప్లికేషన్ స్వీకరించబడుతున్నది భద్రాద్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చి అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలని, దేవి ప్రసన్న వెంకటన్నసయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం:
## ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక ప్రతినిధి మే 09,పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ, పాల ఉత్పత్తుల అవసరాల కోసం పశువులను రవాణా చేయాలంటే వెటర్నరీ శాఖ అనుమతి, పంచాయతీ కార్యదర్శి నుంచి రహదారి పత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వాహనాల్లో పశువులకు సరిపడా స్థలం, గాలి, వెలుతురు, ఆహారం ఉండేలా ఫిట్నెస్ కలిగిన వాహనాల్లోనే రవాణా చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్, వెటర్నరీ వైద్యులు ఉజ్వల, వాసంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.




- ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలిలి- జిల్లా కలెక్టర్ అంకిత్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 09,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు . వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.

ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో,మీడియా బృందం



మే 09 (సీ కే న్యూస్) చేగుంట/ చేగుంట పట్టణ కేంద్రంలో ఆధ్యాత్మిక భావం వెల్లివిరిసేలా చేగుంట మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిరిగోజి నర్సింలు నివాసంలో శనివారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వ్రతాన్ని ఆచరించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరయ్యారు. వచ్చిన అతిథులందరూ స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే నర్సింలు, తమ ఇంట దైవకార్యాన్ని నిర్వహించడం పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్, ఉపాధ్యక్షులు ఏం శ్రీనివాస్, మండల అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మాసాయి పేట శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముజామిల్, ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, దేవేందర్, రాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

## జిల్లాలో లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి.

- కొత్తగూడెం ఐఎంఏ ఫంక్షన్ హాలులో జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో,నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు.

లాడ్జిల యాజమాన్యాలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు

ప్రతి అతిథి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి.

లాడ్జీలో చేరే వారి పేరు,పూర్తి చిరునామా,ఫోన్ నంబర్,వచ్చిన సమయం మరియు వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి. గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు.రిసెప్షన్ వద్ద వారి వివరములు,ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత పంపాలి.

విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే,వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా ( ఫామ్ – సీ)రూపంలో పోలీసులకు సమర్పించాలి.

ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము, గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి.

ఎంట్రన్స్,రిసెప్షన్ మరియు కారిడార్, బయటవైపు రోడ్డు కనిపించే విధంగా,రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి.

అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి.అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా,లాడ్జి గదుల్లో మద్యం సేవించడం, జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా. అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలి.

స్థానిక పోలీస్ స్టేషన్ మరియు ఎస్ హెచ్ ఓ నంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి. పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి.

ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి మరియు మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలి.అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి.

రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటు చేసుకోవాలి. ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి.

సిబ్బంది యొక్క వివరములు,వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే,వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలి. వారి వెరిఫికేషన్ తప్పని సరిగా చేసి ఉండాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే,చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుంది.




## చలో పరేడ్ గ్రౌండ్స్ .

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.




సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే తొమ్మిది. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు మీడియా ద్వారా కార్యకర్తలను కోరినారు .

## చలో ఫరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభ

- కొండ గోపి చింతకాని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మే 10.2026 మ. 4 గం.లకు పరేడ్ గ్రౌండ్స్ సికింద్రాబాద్ బీజేపీ పార్టీ కార్యకర్తలు రాష్ట్ర, జిల్లా, మండల,బూత్ శాఖ నాయకులు అలాగే పార్టీ సానుభూతిపరులు, మోదీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.

గమనిక : ప్రత్యేకంగా రైలు సదుపాయం కలిపించడం జరిగింది. చింతకాని రైల్వేస్టేషన్ లో ఉదయం 8:30 నిమిషాలకు ఆగుతుంది. కాబట్టి చెప్పిన సమయానికి 30నిముషాలు ముందు రాగలరు.

## దళిత క్రిస్టియన్ల సమస్యపై పోరాటం

- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మురళి మాదిగ




**మే 09 (సీ కే న్యూస్) చేగుంట :**నార్సింగి మండల కేంద్రంలో రూబెన్ పాస్టర్ ఆధ్వర్యంలో దళిత పాస్టర్ల సమావేశం నిర్వహించారు. చేగుంట, శంకరంపేట్, నార్సింగి మండలాలకు చెందిన పాస్టర్లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మురళి హాజరై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో దళిత పాస్టర్లు, క్రైస్తవులను అవమానిస్తూ అవహేళనలకు పాల్పడుతున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత క్రైస్తవుల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో జిల్లాలో వేలాదిమందితో శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను బలంగా వినిపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నతనుయేలు, పాస్టర్ ఆనోక్, పాస్టర్ రోనాల్డ్,పాస్టర్ మోషే, పాస్టర్ పౌలు పాస్టర్ ప్రసాద్ పాస్టర్ బాలరాజు పాస్టర్ సుధాకర్, సీమోన్, మండల అధ్యక్షులు పాస్టర్ పద్మారావు పాల్గొన్నారు

## ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో కొమ్మిని రామారావు కుమార్తె నాగవేణి కళ్యాణం సందర్భంగా ప్రధాన మహోత్సవమునకు హాజరై వధువును ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా చూడ చైర్మన్ దుర్గాప్రసాద్ చింతకాని మండల నామవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అమ్మ టి వెంకటేశ్వరరావు అలాగే ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మడపల్లి భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాన్నక శ్రీనివాసరావు చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ టిడిపి సీనియర్ నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి. శ్రీనివాసరావు హై కోర్ట్ సీనియర్ లాయర్ చింతకాని అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ సృష్టికర్త కిలారు చిన్న బాబా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి నాగేశ్వరరావు చింతకాని మాజీ సర్పంచ్ బండి సదేశ్వర రావు చింతకాని మాజీ సర్పంచ్ బండి సుభద్ర తోమ బిక్షం పెద్దగమల వెంకటనారాయణ ఎస్ కే దస్తగిరి యూత్ అధ్యక్షులు కోలా శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల నరసింహారావు కోడవ కంటి సైదులు కోడవకంటి రాంబాబు పగిడిపల్లి శంకర్ తదితరులు నిండు మనసుతో వధువును ఆశీర్వదించడం జరిగినదిద

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న శ్రీమతి నీలం. షమీ రావు



**వరంగల్ సీ కే న్యూస్** శ్రీమతి నీలం షమీ రావు . ఐ.ఏ.ఎస్., సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు భద్రకాళి అమ్మవారు ఈరోజు. దర్శించుకున్నారు వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం శ్రీమతి నీలం షమీ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రెటరీ, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు. సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీమతి షమీ రావు వారికి ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీమతి షమీరావు వెంట శ్రీ అనిల్ కుమార్, డైరెక్టర్, టెక్స్టైల్స్ మరియు శ్రీ శశాంక్, ఎం.డి., టి.జి.ఐ.ఐ.సి తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.దఅనంతరం ఇటీవలె నూతనంగా నియమించబడిన తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ శ్రీ బస్వరాజు శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మమదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వర్రావు మాజీ ధర్మకర్త శ్రీ అడ్లూరి శ్రీనాథ్ తదితరులున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు.



**భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,**భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, మనుబోతుల చెరువు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 4.30 గంటల నుండి 7.30 గంటల వరకు మూడు గంటల పాటు భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ,మనుబోతుల చెరువు డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు,నంబర్ ప్లేట్స్ లేని 30 ద్విచక్ర వాహనాలను,05 ఆటోలను,సీజ్ చేసి సుక్మా జిల్లాకు చెందిన ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.అనంతరం కాలనీల్లో నివసించే స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పీ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట, వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం, కోడిపందాలు, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. తమ కాలనీల్లోకి కొత్తగా ఎవరైనా వ్యక్తులు అద్దెకు వస్తే,ఇంటి యజమానులు వారి ఆధార్ కార్డు,చిరునామాలను సేకరించి పెట్టుకోవాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు తిరుపతి, స్వప్న, రామకృష్ణ, సీఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెటిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్‌కు భద్రాచలంలో ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 09:**తెలంగాణ రాష్ట్ర పెటిక కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన బుడగం శ్రీనివాస్ కి భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బుడగం శ్రీనివాస్ గారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి 40 ఏళ్లుగా పార్టీకి సేవలందించిన శ్రీనివాస్ గారు, పెటిక జాతి అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా కృషి చేయాలని, ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, చింతరేల రవికుమార్, సరేళ్ళ నరేష్, బలుసు నాగ సతీష్, దోడ్డిపట్ల కోటేష్, రత్నం రామాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, నర్రా రాము, బంబోతుల రాజీవ్, బొంత రమణ, నిట్టా రాజు, కారం దుర్గారావు, తాటి ఉదయ్, పెద్దినేని శ్రీనివాస్, మహమ్మద్ జిందా, సరేళ్ళ వెంకటేష్, ఎడారి ప్రదీప్, చింతరేల అరుణ్ రాజ్, సూరంపూడి రామ్ ప్రసాద్, రాగం సుధాకర్, మాగాపు రాజు, కొత్త శ్రీనివాస్, భవాని, మైధిలి, రసూల్, యశోద రాంబాబు, రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విస్తృత పర్యటన.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,**దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబల్లి గ్రామంలో ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక, రైతు వారము కార్యక్రమాల సందర్భంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు. స్వయంగా పనుల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజా క్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బాలల ఆశ్రమంలో చిన్నారి జన్మదిన వేడుకలు.





పిల్లలతో ఆనందం పంచుకున్న కుటుంబ సభ్యులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,**భద్రాచలం పట్టణంలోని చేయూత యాక్షన్ ఫర్ సొసైటీ బాలల ఆశ్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్ పెద్ద కుమారుడు చింతిరాల మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, వారికి కూల్ డ్రింక్స్ మరియు ప్రత్యేక లంచ్ ఏర్పాటు చేశారు. చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ద్వారా ఆనందాన్ని పంచుకుని, సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో చింతిరాల అరుణ్ రాజ్ కుటుంబ సభ్యులు, ఆశ్రమంలోని పిల్లలు పాల్గొన్నారు.

## భద్రాచలం గోదావరి స్నానాల రేవులో గుర్తుతెలియని మృతదేహం కలకలం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 09,**భద్రాచలం గోదావరి స్నానాల రేవు వద్ద హనుమాన్ మాల ధారణలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.స్నానం చేస్తున్న సమయంలో ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు ఎవరు అనే విషయం ఇంకా తెలియరాలేదు.

ఘటన స్థలానికి స్థానికులు, పోలీసులు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.



## మళ్లీ.. చర్చల బాట!?

అమెరికా-ఇరాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తత కొత్త మలుపు తీసుకుంటోంది. నిన్నటి శత్రువులు నేడు చర్చల బల్లదగ్గర కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ చర్చలు నిజంగా శాంతికి దారితీస్తాయా? లేదా మరింత యుద్ధ మేఘాలను పోగేస్తాయా? అనేది ప్రపంచ ఆందోళన. ఒకవైపు చర్చలకు ఆహ్వానం పలుకుతూ, మరోవైపు సైనిక దాడులు కొనసాగిస్తున్న వైరుధ్య వైఖరి ప్రపంచ శాంతిని మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. ఇరు దేశాల మధ్య కేవలం రాజకీయ వివాదం మాత్రమే కాదు -ఇది అణ్వాయుధ ముప్పు, ఆర్థిక సంక్షోభం, ప్రాంతీయ అస్థిరత అనే మూడు కోణాలు కలిసిన సంక్లిష్టమైన సమీకరణం.

2015లో ఒబామా హయాంలో కుదిరిన జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (JCPOA) ఒప్పందం ఒక ఆశాకిరణంగా అంతర్జాతీయ వేదికపై చర్చకు వచ్చింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, చైనాలతో కలిసి ఇరాన్ కుదుర్చుకున్న ఆ ఒప్పందం చారిత్రక విజయంగా అభివర్ణించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పరిమితం చేసుకోవడానికి అంగీకరించడం, పరస్పర ఆంక్షలు సడలించడం ఆనాటి ఒప్పందంలో భాగమయ్యాయి. అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (IAEA) పర్యవేక్షణలో ఇరాన్ అణు సదుపాయాలను తనిఖీకి అనుమతించింది. ఇది నిజంగా ఒక నూతన అధ్యాయానికి నాంది. కానీ 2018లో ట్రంప్ మొదటి పాలనలో ఆ ఒప్పందంనుంచి ఏకపక్షంగా వైదొలగడంతో అన్నీ అడియాశలయ్యాయి. ఆ నిర్ణయం పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతకు విత్తనాలు నాటింది. అమెరికా తాను ఒప్పందం నుంచి వైదొలిగిన వెంటనే ఇరాన్‌పై మరింత కఠిన ఆంక్షలు విధించింది. దీనికి నిరసనగా ఇరాన్ కూడా అణు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించింది. యురేనియం సుసంపన్నీకరణ మళ్లీ ప్రారంభమైంది. ఈ విధంగా నమ్మకం పాతరేసుకుపోయింది, శత్రుత్వం మరింత బలపడింది. బైడెన్ హయాంలో చర్చలు జరిగినా అవి సఫలం కాలేదు. ఇరాన్ ఆంక్షలు తొలగించాలని పట్టుబట్టడం, అమెరికా అణు పరిమితులపై రాజీలేకుండా ఉండటం.. ఇరు పక్షాల మొండి వైఖరులు చర్చలను ఫలించకుండా చేశాయి. వియన్నా, దోహా వేదికలపై జరిగిన సుదీర్ఘ చర్చలు కూడా నిష్ఫలమయ్యాయి. ఇప్పుడు మళ్లీ అదే దారి పట్టినట్టు కనిపిస్తోంది.

ఇప్పుడు ట్రంప్ మళ్లీ అధికారంలోకి వచ్చాక, అదే తీవ్రమైన ధోరణి కొనసాగుతోంది. ఒంటి చేత్తో ఒప్పంద ఆహ్వానం పలుకుతూ, మరో చేత్తో బెదిరింపులు జారీ చేయడం ట్రంప్ వ్యూహం కావొచ్చు. కాల్పుల విరమణ విఫలమైతే ఇరాన్‌నుంచి "పెద్ద వెలుగు" వస్తుందన్న ట్రంప్ వ్యాఖ్యలను విశ్లేషకులు అణు హెచ్చరికగా భావిస్తున్నారు. అంతేకాదు, ఒప్పందంపై సంతకం చేయడం ఇరాన్‌కే మేలని, చేయకపోతే "తీవ్రమైన బాధ" తప్పదన్న హెచ్చరికలు జారీ చేశారు. బందర్ అబ్బాస్, కేష్ ఓడరేవులపై అమెరికా దాడులుచేసి, వాటిని "లవ్ ట్యాప్"గా అభివర్ణించడం.. దౌత్యం కాదు, దర్పం! సైనిక దాడులను ప్రేమతో ఇచ్చిన స్పర్శగా చెప్పుకోవడం అంతర్జాతీయ నీతి నిబద్ధతలను పక్కన పెట్టడమే!


హర్మూజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో కీలక మార్గం. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం ఈ మార్గంగుండా వెళుతుంది. సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్‌వంటి చమురు ఉత్పత్తి దేశాల ఎగుమతులన్నీ ఇక్కడినుంచే సాగుతాయి. ఇక్కడ ఉద్రిక్తత నేరుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. చమురు ధరలు ఆకాశాన్ని తాకితే, అది అన్ని దేశాల సామాన్య ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతుంది. భారత్ సహా పలు దేశాలు ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత్‌కు పర్షియన్ గల్ఫ్ ప్రాంతంతో విస్తారమైన వాణిజ్య, మానవ సంబంధాలున్నాయి. ఇక్కడ అస్థిరత నేరుగా మన ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తుంది.

ఇస్లామాబాద్‌లో జరగనున్న చర్చలు 14 పాయింట్ల ఒప్పందంవైపు దారి తీయవచ్చని నివేదికలు చెప్తున్నాయి. ఇందులో అణు కార్యక్రమ నియంత్రణ, యురేనియం నిల్వల బదిలీ, హర్మూజ్ ఉద్రిక్తతలు తగ్గించడంవంటి కీలక అంశాలు ఉన్నాయి. కానీ టెహ్రాన్ ఆంక్షలు ఎత్తివేయాలన్న డిమాండ్‌పై రాజీ పడే సూచనలు లేవు. అమెరికా కూడా అణు నియంత్రణలో రాయితీలిచ్చే స్థితిలో లేదు. ఇరు పక్షాల

### సంపాదకీయం

మధ్య విశ్వాసలోపం అన్నిటికంటే పెద్ద అడ్డంకి. పాకిస్థాన్ వేదికగా జరిగే చర్చలు ఒక మంచి నిర్ణయమే అయినప్పటికీ, ఇస్లామాబాద్ స్వయంగా ఆర్థిక, రాజకీయ అస్థిరత ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ వేదిక ఎంత ప్రభావవంతంగా పనిచేస్తుందో అనుమానమే. అంతేకాదు, ఇరాన్ ఒప్పందానికి నిజంగా సిద్ధంగా ఉందా? లేదా సమయం సాగదీస్తోందా? అన్న అనుమానాలూ బలంగా ఉన్నాయి. ఇరాన్ సైతం మెత్తగా లేదు. ఐక్యరాజ్యసమితికి లేఖ రాసి, అమెరికా సైనిక కార్యకలాపాలు కొనసాగితే "విపత్కర పరిణామాలు" తప్పవని హెచ్చరించడం -ఇది కేవలం మాటలు కాదు, సైనిక ప్రతీకారానికి సిద్ధంగా ఉన్నామన్న సంకేతం. ఇరాన్ వెనుక రష్యా, చైనాల మద్దతు ఉన్నంత కాలం ఆ దేశం అమెరికా ఒత్తిడికి తలొగ్గే అవకాశాలు తక్కువే. అయితే -అణ్వస్త్రం ప్రసక్తి వచ్చేంత దూరం వెళ్లిన ఈ వివాదం, దౌత్యపరమైన పరిష్కారం కోసం నిజాయితీగా ప్రయత్నాలు జరగాలని కోరుతోంది. ట్రంప్ "పెద్ద వెలుగు" అని సూచించిన భాష ప్రమాదకరమైన మూర్ఖత్వం. ఒక దేశ నాయకత్వాన్ని "ఉన్మాదులు" అని పిలవడం దౌత్యనీతికి విరుద్ధమే కాదు, పరిష్కారానికి మరింత దూరమయ్యే దారి. బెదిరింపులు శాంతిని తేవు, శత్రువును మరింత పట్టుదలకు పురిగొల్పుతాయి.

ఈసారి చర్చలతోనైనా శాంతి సాధ్యమేనా? అన్న సందేహాలు ప్రపంచాన్ని ముసరడం అతిశయోక్తి కాదు. ఇస్లామాబాద్ చర్చలు ఒక అవకాశం. కానీ గతం గుణపాఠం నేర్పినట్టు, బెదిరింపులు, ఆంక్షలు, దాడులతో కూడిన నేపథ్యంలో నిజమైన శాంతి ఒప్పందం కుదరడం కష్టం. అగ్నికి అగ్నితో సమాధానమివ్వడం పశ్చిమాసియాను మరింత అగ్నిగుండంగా మారుస్తుంది. ప్రపంచ దేశాలు, ముఖ్యంగా యూరోప్, భారత్, చైనా వంటి ప్రభావవంతమైన శక్తులు మధ్యవర్తులుగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెండు దేశాలూ తమ దేశ ప్రజల సంక్షేమం, ప్రపంచ శాంతి దృష్టితో ఆలోచిస్తే -ఒప్పందం సాధ్యమే. చరిత్ర నిరూపించింది -యుద్ధాలు సమస్యలు పరిష్కరించవు, చర్చలే సుస్థిర పరిష్కారాలు తీసుకొస్తాయి. అదే నేటి అవసరం, అదే ప్రపంచ ఆకాంక్ష!



## యువతలోనూ బ్రెయిన్ స్ట్రోక్!

బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్న వారిలో యువత సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. మొత్తం పక్షవాత కేసుల్లో సుమారు 14 శాతం 18 నుండి 44 ఏళ్ల మధ్య వయసు గలవారే ఉండటం వైద్య నిపుణులలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తాజా సమగ్ర అధ్యయనం ఆందోళనకరమైన విషయాన్ని బయటపెట్టింది. దేశవ్యాప్తంగా పలు ప్రముఖ ఆసుపత్రులలోని 34,000కు పైగా కేసులను క్షుణ్ణంగా పరిశీలించిన అధ్యయనకారులు, వేగంగా విస్తరిస్తున్న ఈ ప్రజారోగ్య సమస్యను బయటపెట్టారు. అంతేకాకుండా పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన దేశంలో చాలా చిన్న వయసులోనే పక్షవాతాలు సంభవిస్తున్నాయని స్పష్టంగా వెల్లడిస్తున్నారు. ఇది భారతదేశం ఎదుర్కొంటున్న విశిష్టమైన, గంభీరమైన ఆరోగ్య సవాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

భారత్‌లో స్ట్రోక్ ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిందని నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో మరణానికి నాలుగో ప్రధాన కారణంగా, అంగవైకల్యానికి ఐదో ప్రధాన కారణంగా స్ట్రోక్ నిలుస్తున్నట్టు అధ్యయన నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ గణాంకాలు దేశ ఆరోగ్య వ్యవస్థపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయి. ముఖ్యంగా యువత విషయానికి వస్తే, శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకేచోట కూర్చుని పని చేయడమే స్ట్రోక్‌కు ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. ఐటీ రంగంలో, కార్పొరేట్ కార్యాలయాలలో పని చేసే యువత సేద తీరే అవకాశం లేకుండా ఒకే భంగిమలో పని చేయడంవల్ల రక్తప్రసరణ తీవ్రంగా దెబ్బతింటున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా, జంక్ ఫుడ్, అధిక ఉప్పు వినియోగం, మసాలాలు నింపిన ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవడంవల్ల చిన్న వయసులోనే రక్తపోటు అనూహ్యంగా పెరుగుతున్నది. ఇది నేరుగా స్ట్రోక్ ప్రమాదాన్ని రెట్టింపు చేస్తున్నదన్నది నిపుణుల మాట.

కెరీర్ పోటీలో నెగ్గాలని, వ్యక్తిగత జీవితంలో అందరినీ మించిపోవాలని అత్యధిక ఒత్తిడికి గురవ్వడం నేటి యువత సాధారణ జీవనశైలిగా మారిపోయింది. సరైన నిద్ర లేకపోవడం వల్ల రక్తనాళాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతున్నది. రాత్రిపూట మేల్కొని పని చేయడం, ఫోన్లకు అతుక్కుపోవడం వంటి అలవాట్లు నేరుగా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. పొగతాగడం, మద్యం సేవించడం వల్ల రక్తనాళాలు గట్టిపడి, రక్తప్రసరణకు తీవ్రమైన ఆటంకం కలుగుతున్నది. ఇవన్నీ కలిసి చిన్నవయసులోనే స్ట్రోక్ ముప్పును అనేక రెట్లు పెంచుతున్నాయని అధ్యయనకారులు స్పష్టం చేస్తున్నారు.

అయితే, ఇది తప్పించుకోలేని సమస్య కాదని, జీవనశైలిలో సరైన మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు ధైర్యం చెబుతున్నారు. పని ఒత్తిడిని తగ్గించుకోవడం, మనసు ప్రశాంతంగా ఉంచుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్యమైన ఆహారం తీసుకోవడం లాంటి చిన్న చిన్న మార్పులతో ఈ ప్రమాదం నుంచి బయటపడొచ్చని స్పష్టంగా చెబుతున్నారు. రోజుకు కనీసం 30 నిమిషాలు నడవడం, యోగా లేదా ధ్యానం చేయడం, పోషకాలు నిండిన ఆహారం తీసుకోవడం, తగినంత నీళ్ళు తాగడం వంటి అలవాట్లు స్ట్రోక్ నివారణకు ఎంతగానో తోడ్పడతాయని వైద్యులు సూచిస్తున్నారు. నేటి యువత తమ ఆరోగ్యాన్ని అత్యంత విలువైన సంపదగా భావించి, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చని నిపుణులు పిలుపు ఇస్తున్నారు.

## మూగవోతున్న మట్టి తల్లి!



భారతదేశ వ్యవసాయ రంగంలో ఒక నిశ్శబ్ద సంక్షోభం పొంచి ఉంది. కన్నుకు కనిపించని ప్రమాదం నేరుగా నేల అడుగుల్లో దాగి ఉంది. పచ్చని పంట చేలు చూసి సంతోషపడుతున్న మనకు తెలియదు -ఆ నేల లోపల పోషకాలు ఒక్కొక్కటిగా అడుగంటిపోతున్నాయని. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు చేస్తున్న హెచ్చరికలు ఇప్పుడు లెక్కపెట్టకపోతే, రేపటి తరానికి ఆహారం అందించే సత్తా మన నేలకు మిగలదు.

సంఖ్యలు చెప్పే సత్యం

2025నాటి అంచనాల ప్రకారం దేశంలో సుమారు 64 శాతం సాగుభూమిలో నత్రజని లోపముంది. 48.5 శాతం నేలల్లో సేంద్రీయ కర్బనం తగ్గింది. దేశంలోని 90 శాతానికి పైగా సాగుభూముల్లో నత్రజని, భాస్వరం కొరత తీవ్రంగా ఉంది. 50 శాతం భూముల్లో పొటాషియం లోపం కనిపిస్తోంది. సల్ఫర్ కొరత 41 శాతం, జింక్ కొరత 36.5 శాతం, బోరాన్ కొరత 23.2 శాతం నేలల్లో నమోదవుతోంది. సగటు నేల సేంద్రీయ కర్బనం శాతం కేవలం 0.54 శాతం వద్ద ఉండటం -ఆందోళనకరమైన స్థాయిగా నిపుణులు చెప్తున్నారు. ఇరవై ఏళ్ల క్రితం ఒకటిరెండు పోషకాల లోపం మాత్రమే కనిపించేది. నేడు ఎనిమిదినుంచి తొమ్మిది రకాల పోషకాల లోపాలు ఒకేసారి కనిపిస్తున్నాయి. ఇది నేల ఎంత వేగంగా క్షీణిస్తోందో చెప్పే నిదర్శనం.

సమస్య వేర్లు ఎక్కడున్నాయి?

1960 దశకంనుంచీ దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెద్దగా పెరగలేదు. కానీ జనాభా ఆగకుండా పెరుగుతూనే ఉంది. దీంతో ఉన్న భూమిలోనే ఎక్కువ దిగుబడి తీయాలని రైతులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రెండు పంటలు వేసే భూమి విస్తీర్ణం 1965-66లో 19.7 శాతంగా ఉండేది. 2023 నాటికి అది 56.8 శాతానికి పెరిగింది. అంటే ఒకే నేలను ఏడాదికి రెండు మూడు పర్యాయాలు దున్ని విత్తుతున్నారు. నేల తన పోషకాలను తిరిగి పుంజుకునే అవకాశం కూడా ఇవ్వకుండా పంటల వెంట పంటలు వేస్తున్నారు.

వరి-గోధుమ ఏకపంట పద్ధతి మరింత ప్రమాదకరంగా మారింది. 1970 దశకం నుంచీ ఈ పద్ధతి విపరీతంగా విస్తరించింది. ప్రతి హెక్టారుకు ఏడు టన్నుల వడ్లు, నాలుగు టన్నుల గోధుమలు పండిస్తే -అది నేలనుంచి సుమారు 300 కిలోల నత్రజని, 30 కిలోల భాస్వరం, 300 కిలోల పొటాషియంను తీసుకుంటుంది. 2024-25లో దాదాపు 4.5 కోట్ల హెక్టార్లలో వరి సాగు జరిగింది. ఒక హెక్టారు వరి పంట 100నుంచి 160 కిలోల నత్రజని, 20నుంచి 30 కిలోల భాస్వరం, 120నుంచి 180 కిలోల పొటాషియంను నేలనుంచి గ్రహిస్తుంది. ఈ పోషకాలు తిరిగి భర్తీ చేయకపోవడంతో, నేలసారం రోజురోజుకూ తరిగిపోతోంది.

తెలుగు రాష్ట్రాల పరిస్థితిని చూస్తే -తెలంగాణలో 89 శాతం వరి పండించే నేలల్లో అదే పంట మళ్లీ మళ్లీ వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 47 శాతం నేలల్లో ఇదే ధోరణి కొనసాగుతోంది. ఇది దీర్ఘకాలంలో ఆ నేలలను పూర్తిగా నిస్సారం చేసే ప్రమాదం.

**రసాయన ఎరువులపై పిచ్చి నమ్మకాలు**


'ఎక్కువ ఎరువులు వేస్తే, ఎక్కువ దిగుబడి వస్తుంది' అనే తప్పుడు నమ్మకం రైతుల్లో బలంగా పాతుకుపోయింది. దీనివల్ల నత్రజని, భాస్వరం ఎరువులను విపరీతంగా వాడుతున్నారు. కానీ పొటాషియం, జింక్, బోరాన్, ఐరన్ వంటి సూక్ష్మపోషకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. పంటలకు ఆ పోషకాలు అవసరమైనప్పుడు నేలనుంచి తీసుకుంటాయి. కానీ తిరిగి నింపే ప్రయత్నం జరగడం లేదు. దీనినే 'పోషకాల మైనింగ్' అంటారు. నేలనుంచి తోడుకుంటూ పోవడమే తప్ప, తిరిగి నింపడం లేదు.

పంట వ్యర్థాలను పొలంలో దహనం చేయడంవల్ల నేలకు తిరిగి చేరాల్సిన సేంద్రీయ పదార్థం నష్టపోతోంది. పంట కోసిన తర్వాత మిగిలే గడ్డీ, తొట్టెలు నేలలో కలిస్తే అవి సేంద్రీయ పదార్థంగా మారి నేలసారం పెంచుతాయి. కానీ వాటిని తగులబెట్టడంతో ఆ పోషకాలు పొగలో కలిసిపోతున్నాయి.

**పర్యావరణ చక్రం చెడిపోతోంది**

పోషకాల క్షీణత కేవలం పంటలకే కాదు -దీని ప్రభావం మనిషి ఆరోగ్యంపైనా తీవ్రంగా పడుతోంది. నేలలో జింక్ తగ్గిపోతే, ఆ నేలలో పండిన ఆహారంలో కూడా జింక్ తక్కువగా ఉంటుంది. ఆ ఆహారాన్ని తినే మనుషుల్లో, పిల్లల్లో పోషకాహారలోపం పెరుగుతుంది. ఇది ఆహార భద్రత సమస్యను దాటి, ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. నేల సేంద్రీయ కర్బనం తగ్గడంతో నేల నీటిని నిల్వ చేసే శక్తి తగ్గుతుంది. వరదలు, కరువులు మరింత తీవ్రమవుతాయి. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. నేల సంక్షోభానికి పరిష్కారాలు ఉన్నాయి. కానీ వాటికి రైతుల వైఖరిలో మార్పు, ప్రభుత్వ చొరవ, శాస్త్రీయ దృక్పథం.. మూడూ కలిసి అవసరం. మొదటగా, నేల పరీక్ష ప్రతి రైతుకు తప్పనిసరి అలవాటు కావాలి. ఏ నేలలో ఏ పోషకం తక్కువగా ఉందో తెలుసుకుని, దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి. గుడ్డిగా ఎరువులు వేయడం ఆపాలి. రెండవది, నత్రజని, భాస్వరంతోపాటు పొటాషియం, జింక్, బోరాన్, ఐరన్‌వంటి సూక్ష్మపోషకాలను కూడా సమతుల రీతిలో అందించాలి. సరైన సమయానికి, సరైన మోతాదులో, సరైన ఎరువు అనే సూత్రాన్ని ఆచరించాలి. మూడవది, రసాయన ఎరువులను తగ్గించి సేంద్రీయ, జీవ ఎరువుల వాడకం పెంచాలి. పంట వ్యర్థాలను దహనం చేయడం ఆపి, వాటిని పొలంలో కలిపే అలవాటు చేసుకోవాలి. నాలుగవది, ఏకపంట పద్ధతి నుంచి పంట మార్పిడి విధానానికి మారాలి. వేర్వేరు పంటలు వేయడం వల్ల నేల ఒత్తిడి తగ్గుతుంది, వివిధ పోషకాలు నేలలో సమతుల్యంగా ఉంటాయి.

మన పూర్వీకులు భూమిని 'భూమాత'గా పూజించారు. నేల పోషకాలు తగ్గిపోవడం అంటే ఆ తల్లి శరీరం చీకిపోవడమే. ఈ నిజాన్ని నేడు మనం గుర్తించాలి. వ్యవసాయం కేవలం ఈ సీజన్ దిగుబడికి కాదు. రాబోయే తరాల ఆహారానికి నేలను సంరక్షించుకోవడం. ఇది జాతీయ బాధ్యత. రైతులు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు.. ముగ్గురూ కలిసి సమన్వయంతో పని చేయకపోతే, నేల నిర్జీవమైన రోజు మన ఆహారభద్రత చేజారిపోతుంది. మట్టిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమే. ఈ సత్యాన్ని ఇప్పుడే గుర్తించకపోతే తర్వాత భవిష్యత్ శూన్యం!




ఆకాశానికి నిచ్చెన వేయడం ఎంత అతిశయోక్తో.. కేవలం వేడి నీళ్లు తాగి బరువు తగ్గాననడం అంతే అతిశయోక్తి! వేడినీటితో బరువు తగ్గరన్నది వైద్యులు చెప్తోన్న శాస్త్రీయ రుజువు. వేడినీరు తాగితే బరువు తగ్గొచ్చన్నది అపోహ మాత్రమేనని, వేడినీరు జీర్ణక్రియకు దోహదపడుతుంది కానీ, అదొక్కటే బరువును తగ్గించలేదని -శాస్త్రాన్ని చదువుకున్న వైద్యులు చెప్తోన్న మాట. సో, సోషల్ మీడియా వైద్యుల మాట నమ్మకం. సరైన ఆహారం, చురుకైన జీవనశైలి, రోజువారీ ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగిస్తేనే బరువు తగ్గడం సాధ్యమవుతుంది. ఆ ప్రక్రియకు వేడి నీరు దోహదం చేస్తుంది తప్ప దానికి ప్రత్యామ్నాయంగా పనిచేయదు.


-మహాదేవ

**వింతల్లో వింతలు**

## శాంతి'విడాకులు!




టర్కీలోని ఇస్తాంబుల్‌కు చెందిన దంపతులు బుగ్రా బి, ఎజ్గి బి వైవాహిక జీవితం సజావుగా సాగడం లేదని భావించి శాంతియుతంగా విడిపోవాలని ఒప్పందానికి వచ్చారు. అయితే, వారి విడాకుల ఒప్పందంలో అసాధారణమైన నిబంధన ఆకర్షించింది. దంపతులకు ఉన్న రెండు పిల్లుల సంరక్షణ బాధ్యతను భార్య ఎజ్గికే అప్పగించారు. అయితే, ఆ పిల్లులను పోషించే ఆర్థిక బాధ్యతను భర్త బుగ్రా స్వచ్ఛందంగా స్వీకరించాడు. ప్రతి మూడు నెలలకు పదివేల టర్కిష్ లీరాలను పిల్లుల నిర్వహణకు చెల్లించాలని ఒప్పందపత్రంపై సంతకం చేశాడు. ఈ ఘటన టర్కీవ్యాప్తంగా వైరల్ అయ్యింది. పెంపుడు జంతువుల కోసం విడాకుల ఒప్పందంలో ఆర్థిక నిబంధన పొందుపరచడంతో.. దీన్ని "కొత్తరకం భరణం"గా అభివర్ణిస్తున్నారు. పెంపుడు జంతువులను కలిగి ఉన్న దంపతులు విడిపోయేటప్పుడు వాటి సంరక్షణ, ఆర్థిక బాధ్యతల విషయంలో ఈ కేసు ఒక కొత్త ఆలోచనను ముందుకు తెచ్చింది.



# ఫుల్ స్వింగ్‌లో 'ఇరుముడి'

మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్ క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న సినిమా మొదటి అనౌన్స్‌మెంట్‌నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తోపాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో సినిమా రానుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. తాజా సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుంది. చిత్రానికి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ సినిమాను నిర్మిస్తోంది. రవితేజ కెరీర్‌లో సినిమా ప్రత్యేక మైలురాయిగా నిలిచే అవకాశాలున్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం.

## హాట్ స్టార్!





# షేక్‌చేస్తున్న రణబాలి గ్లింప్స్





విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుక అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా సినిమానుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సినిమాకు అజయ్-అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా సినిమా విడుదల కాబోతుంది.

# లగాన్ డైరెక్టర్‌తో మళ్లీ ఆమిర్

బ్లాక్ బస్టర్ 'లగాన్'ను అందించిన గ్రేట్ కాంబో 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలవనుందా? బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ తన వైవిధ్యమైన నటనతో, అశుతోష్ గోవారికర్ తన అద్భుతమైన మేకింగ్‌తో భారత క్రికెట్ దిగ్గజం లాలా అమర్‌నాథ్ జీవిత విశేషాలను వెండితెరపై ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక బయోపిక్ కేవలం ఒక క్రీడాకారుడి బయోపిక్‌గానే కాకుండా, దేశ చరిత్రలోని కీలక ఘట్టాలను చూపించబోతున్నట్టు తెలుస్తోంది. 1933లో భారత క్రికెట్ తరపున తొలి టెస్ట్ సెంచరీ సాధించిన మొట్టమొదటి ఆటగాడిగా లాలా అమర్‌నాథ్ చరిత్ర సృష్టించారు. స్వాతంత్ర్యానంతరం భారత జాతీయ జట్టుకు తొలి కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. అయితే ఈ చిత్రంలో కేవలం ఆయన క్రికెట్ రికార్డులను మాత్రమే కాకుండా, 1947నాటి దేశ విభజన సమయంలో చోటుచేసుకున్న భయానక పరిస్థితులు, ఆ అల్లకల్లోల వాతావరణం, ఆయన వ్యక్తిగత, వృత్తిగత జీవితాలను ఏవిధంగా ప్రభావితం చేశాయనే కోణాన్ని అత్యంత భావోద్వేగభరితంగా చిత్రీకరించబోతున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమీర్ ఖాన్ తన పాత్ర కోసం ఇప్పటికే ప్రత్యేక కసరత్తులు ప్రారంభిస్తున్నట్టు సమాచారం. తాజా సమాచారం ప్రకారం రెగ్యులర్ షూటింగ్‌ను సెప్టెంబర్ 2026లో ప్రారంభించేందుకు చిత్ర యూనిట్ ప్రణాళికలు రూపొందిస్తోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'లగాన్' ఆస్కార్ నామినేషన్ వరకు వెళ్లి ప్రపంచవ్యాప్తంగా భారతీయ సినిమా సత్తాను చాటిచెప్పిన నేపథ్యంలో మళ్లీ ఇదే కాంబినేషన్ నుండి మరో క్రికెట్ నేపథ్యంలో వస్తున్న బయోపిక్‌పై అటు సినీ ప్రియులలోనూ, ఇటు క్రికెట్ అభిమానులలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.





# 'పాంచాలి.. పంచభర్తృక'

రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పూర్తిస్థాయి హాస్య చిత్రం "పాంచాలి పంచభర్తృక". రోయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ పతాకాలపై రాజ్ పవన్, వెంకట్ దుగ్గిరెడ్డి నిర్మిస్తున్నారు. గంగ సప్తశిఖర దర్శకత్వం వహించిన సినిమా ప్రస్తుతం విడుదలకు సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని "సెనోరిటా రాసిస్తా నా ఆస్తి నీ పేరిట" అనే రెట్రో సాంగ్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మీడియాతో సినిమా విశేషాలను పంచుకుంది. చాలా కాలం తర్వాత తనకు ఇలాంటి అరుదైన పాత్ర దక్కిందని, ఫైట్లు, పాటలతో పాత రాజేంద్రప్రసాద్‌ను ఈ సినిమాలో చూస్తారని ఆయన అన్నారు. తొలిసారి హీరోగా నటిస్తున్న ప్రముఖ ర్యాపర్ రోల్ రైడా మాట్లాడుతూ.. ఇది ప్రేక్షకులకు మంచి ఫన్ ట్రీట్ అని, ఆద్యంతం నవ్విస్తుందని చెప్పారు. తెలుగు తెరపై ఆరోగ్యకరమైన హాస్యం చూసి చాలా రోజులైందని, పర్ఫెక్ట్ కామెడీ టైమింగ్‌తో నటించడం సవాల్‌గా అనిపించిందని మరో నటుడు జెమినీ సురేష్ పేర్కొన్నారు. సెటిల్డ్ కామెడీతో మెప్పించడం కొత్త నటుడిగా తనకు ఒక పరీక్ష అని, సహ నిర్మాతలు శ్రీకాంత్ శెట్టివారి, సాయినాథ్ మన్యంల సహకారంతో క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా సినిమాను నిర్మించామని హీరో కమ్ ప్రొడ్యూసర్ రాజ్ పవన్ తెలిపారు. నెల్లూరు యాసలో నటించడం తనలోని అసలైన నటుడిని బయటకు తీసుకువచ్చిందని మరో నిర్మాత, నటుడు వెంకట్ దుగ్గిరెడ్డి అన్నారు. రచయిత బాబీ అందించిన బలమైన కథను హాస్యంతో చెప్పామని, ఇందులోని డైలాగ్స్ కచ్చితంగా ట్రెండ్ అవుతాయని దర్శకుడు గంగ సప్తశిఖర ధీమా వ్యక్తం చేశారు.






# ఎన్టీఆర్ లుక్ సిద్ధమైందా?

ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో భారీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమా తర్వాత తారక్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో గాడ్ ఆఫ్ వార్ అనే మరో భారీ సబ్జెక్టు చేయనున్నాడు. అయితే ఈ సినిమా కూడా పూర్తిగా మరో ప్రపంచం కాగా.. ఈ చిత్రం తాలూకా సబ్జెక్టుని మరింత లోతుగా తారక్ ఎప్పుడునుంచో అర్థం చేసుకునే పనిలో ఉన్నాడు. అయితే మే 20 ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా గాడ్ ఆఫ్ వార్ నుంచి కూడా క్రేజీ ట్రీట్ వస్తుందనే టాక్ ఉంది కానీ లేటెస్ట్‌గా మరో ఇంట్రెస్టింగ్ లీక్ బయటకి వచ్చింది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ లుక్ సిద్ధం చేసేశారా అంటే అవుననే అనుకునేలా సూచనలు కనిపిస్తున్నాయి. తాజాగా సంగీత దర్శకుడు ఎస్ఎస్ థమన్ తన సోషల్ మీడియా స్టోరీలో పోస్ట్ చేసిన పిక్ వైరల్‌గా మారింది. అయితే ఇందులో తారక్ లుక్ చాలా రిఫ్రెషింగ్‌గా ఉంది కానీ ఇది గాడ్ ఆఫ్ వార్ కోసం సిద్ధం చేసిన లుక్ కాదు.. అసలు ఎన్టీఆర్ ఆ లుక్‌లోనే లేడు. ఇది ఏఐతో చేసిన ఫోటో కాగా దానిని థమన్ తనకి నచ్చి పోస్ట్ చేసుకున్నాడు. దీనితో ఈ పిక్ నిజమేనేమో అని కొందరు అభిమానులు భావిస్తున్నారు. కానీ కాదు. ప్రస్తుతం తారక్ ప్రశాంత్ నీల్ సినిమా లుక్‌లోనే కొనసాగుతున్నాడు.

# వాళ్లంతా.. పీఆర్ సూపర్‌స్టార్లే

నటి అమీషా పటేల్ సోషల్ మీడియా వేదికగా యువ హీరోయిన్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'గదర్-2'తో భారీ విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం ఉన్న హీరోయిన్లు వారి క్రేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ టెక్నిక్స్ వాడుతున్నారంటూ వరుస పోస్టులు పెట్టారు. "బాక్సాఫీస్‌లో చరిత్ర సృష్టించినప్పుడు మాత్రమే మిమ్మల్ని మీరు సూపర్ స్టార్ అని పిలుచుకోండి. అప్పటివరకూ పీఆర్ గేమ్‌లు ఆపండి. మీరు బాధపడినా ఇది చేదు నిజం. తమ కెరీర్‌లో ఇప్పటివరకు ఒక్క సోలో బ్లాక్‌బస్టర్ కూడా సాధించని చాలామంది హీరోయిన్లు.. ఏడాదికి రెండు సినిమాలు చేస్తూ తమను తాము స్టార్లుగా పిలుచుకుంటున్నారు. కేవలం షూటింగ్ సెట్స్‌లో ఉన్నంతమాత్రాన మీరు స్టార్ అయిపోరు. మీరు కేవలం ఒక ప్రాజెక్ట భాగమైన నటులు మాత్రమే అవుతారు"



"తమ కెరీర్‌లో కనీసం ఒక్క సినిమా కూడా రూ.200 కోట్ల క్లబ్లో చేరని హీరోయిన్లు.. తమ పీఆర్ టీంలకు డబ్బులిచ్చి తమను తాము నంబర్ 1, నంబర్ 2 అని పిలిపించుకుంటున్నారు. ఇది 2026. 2000 సంవత్సరం కాదు. ఈ రోజుల్లో రూ.100 కోట్లు అంటే పెద్ద విషయం కాదు. హీరోయిన్‌గా నేను మూడు అతిపెద్ద సోలో బ్లాక్‌బస్టర్ హిట్లలో నటించా. ఇప్పటికీ అవి నా కో-స్టార్స్ కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్స్. కానీ ఇతర హీరోయిన్లలా నేను పీఆర్‌తో ప్రచారాన్ని చేసుకోవడం లేదు" అని తన పోస్టులో రాసుకొచ్చారు.